నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం 28
ఏప్రిల్ 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

# రాష్ట్రంలో విధ్వంసకర దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి





ఆత్మకూరు లో మాట్లాడుతున్న చంద్రబాబు



తరలివచ్చిన నేతలు అభిమానులు.

**-అన్నివర్గాలకు ప్రయోజం కల్గించేది తెలుగుదేశం**
**-అబద్ధాలకోరు జగన్**
**- మాఫియాల పాలనపోవాలి -అభివృద్ధిపాలనరావాలి**
**-ఆత్మకూరుకు గత వైభవం తెస్తా**
**-ఆత్మకూరు ప్రజాగళంలో నారా చంద్రబాబునాయుడు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో విధ్వంసకర, దుర్మార్గపు, అప్రజాస్వామిక, రాజ్యాంగవిరుద్ధ పాలన సాగుతుందని, త్వరలో జరిగే ఎన్నికల్లో ఈ వైసిపి పాలనకు చరమగీతం పాడాలని, దుర్మార్గుడు జగన్‌ను ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం జాతీయాధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలిలో జరిగిన ప్రజాగళం బహిరంగసభలో చంద్రబాబునాయుడు ప్రసంగించారు. స్థానిక అభయాంజనేయస్వామి విగ్రహసమీపంలోని గురుకుల పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌వద్దకు చేరుకున్న చంద్రబాబునాయుడు అక్కడనుండి నెల్లూరుపాళెం కూడలి వరకు రోడ్‌షో నిర్వహించారు. మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగసభలో చంద్రబాబునాయుడు ప్రసంగిస్తూ రాష్ట్రంలో అత్యంత దుర్మార్గపుపాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శల వర్షం కురిపించాడు. రాష్ట్రంలో జగన్‌పాలన అవినీతిమయమని, మాఫియాల రాజ్యమని, అన్నివర్గాలను మోసం చేశాడని, ఇచ్చి హామీలు నిలబెట్టుకోలేదని, మళ్ళీ మభ్యపెట్టే అబద్ధాలు చెబుతున్నాడని, ప్రజలు నమ్మేపరిస్థితే లేదని ఆయన పేర్కొన్నారు. మద్యం నిషేదించిన అనంతరమే తాను ఓటు అడుగుతానని ప్రగల్భాలు పలికిన జగన్ సిగ్గు లేకుండా మళ్ళీ ఓట్లడుగుతున్నాడని ఆయన విమర్శించారు. ఉద్యోగాలిచ్చాడా, ఉద్యోగుల సిపిఎస్ రద్దుచేశాడా, మెగా డిఎస్‌సి ఇచ్చాడా, పరిశ్రమలు తెచ్చాడా, నాశిరకం మద్యంను ధరలు రెట్టింపుచేసి అమ్ముతున్నాడాలేదా, ధరలు పెరిగాయా లేదా, పన్నులు పెరిగాయాలేదా, చెత్తపన్ను వేశాడాలేదా అంటూ ప్రజలను చంద్రబాబు ప్రశ్నించగా లేదులేదు అంటూ ప్రజలనుండి విశేషస్పందన లభించింది. తాను అధికారంలోకి వస్తే అభివృద్ధే అజెండాగా పనిచేస్తా, రాష్ట్రాన్ని మళ్ళీ గడిలో పెడతా, అన్ని ప్రాజెక్టులు పూర్తిచేస్తా, అన్నివర్గాలకు ప్రయోజనం కల్పిస్తా, సూపర్‌సిక్స్‌పథకాలు అమలుచేస్తా, యువతా మేలుకో, మహిళా మేలుకో, రైతన్నా, కూలన్నా, ఉద్యోగులారా, ఉపాధ్యాయులారా మేలుకో, దుష్టపాలనను సాగనంపండి, తెలుగుదేశం అంటే అభివృద్ధి అని గుర్తించి టిడిపిని గెలిపించండి, ఆత్మకూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పేరుకేనని, పెత్తనం వెంకటేశ్వర్లురెడ్డిదని, ఈనియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని, ఇసుక,మద్యం,మటి దోపిడీ పెరిగిపోయిందని, సోమశిల ప్రాజెక్టు ఆప్రాన్‌ను పట్టించుకోలేదని, ప్రాజెక్టు కూలితే ఎవరు బాధ్యులని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. రాష్ట్ర భవిష్యత్తుకోసం, బిడ్డల భవిష్యత్తుకోసం, అన్నివర్గాల సంక్షేమం కోసం, అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలంతా తెలుగుదేశం, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థులుగా తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి, గతంలో ఆత్మకూరులో అనూహ్యఅభివృద్ధి చేసి చూపిన అనుభవజ్ఞుడు, సీనియర్ నాయకుడు ఆనం రామనారాయణరెడ్డిని గెలిపించాలని, సేవాభావం కలిగిన, అత్యంత సౌమ్యుడు, స్వంత నిధులు ప్రజా, సామాజిక సేవలందించే తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను సైకిల్‌గుర్తుపై ఓట్లువేసి ఘన విజయం చూకూర్చాలని, రామనారాయణరెడ్డి తన దృష్టికి తెచ్చిన ఆత్మకూరు నియోజకవర్గంలోని సోమశిల హైలెవల్‌కెనాల్, పర్యాటకకేంద్రాలు, హాస్పిటల్‌లో మెరుగైన వసతుల కల్పన తదితరాలన్నింటినీ తాను అధికారంలోకి వచ్చాక తప్పకుండా చేస్తానని, అపారఅనుభవనేత రామనారాయణరెడ్డి తప్పకుండా తన ద్వారా



బుచ్చిరెడ్డి పాలెంలో మాట్లాడుతున్న చంద్రబాబు

చేయిస్తారని, వేమిరెడ్డి, ఆనంలను గెలిపిస్తే ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. వైసిపి అవినీత పాలనలో ప్రజలు బాగుపడలేదని, జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవిసుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిలు బాగుపడ్డాలని ఆయన పేర్కొన్నారు. రైతుల స్వంత ఆస్థులను కూడా వివిద సర్వేలపేరుతో కాజేసే కుట్రలు చేస్తున్న జగన్‌వైఖరిని అందరూ అర్థం చేసుకోవాలని, మళ్ళీ అబద్ధాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను త్రిప్పికొట్టాలని చంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. మంచికిఓట్లువేసి ధర్మాన్ని కాపాడాలన్నారు. గతంలో జిల్లా వరప్రసాదిని సోమశిల ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 34టిఎంపిలు ఉండగా ఎన్‌టిరామారావు ఈజిల్లాను సస్యశ్యామలం చేయాలని 78టిఎంపిలకు పెంచారని, కండలేరు నిర్మించారని, తన హయాంలో చెన్నూకు కాలువ నిర్మించానని, వర్షాభావ పరిస్థితిలో శ్రీశైలం నుండి నీటిని సోమశిలకు రప్పించి పంటపండించానని, ఈప్రభుత్వం సాగునీరివ్వలేని దుస్థితిలో ఉందన్నారు. ఇదే జిల్లాకు చెందిన వ్యవసాయమంత్రి వ్యవసాయాన్ని

మిగతా 2లో

## కోడ్ అమలును అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలి
### ....జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్



**నెల్లూరు, ( మేజర్ న్యూస్)**ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నందున కోడ్ అమలును అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ సంబంధిత అధికారులు ఆదేశించారు. స్టార్ క్యాంపెనర్లు ప్రచారానికి వస్తున్నందున కోడ్ ఉల్లంఘన జరగకుండా నిశితంగా పరిశీలించాలన్నారు. శనివారం అయన జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటిలిజెన్స్ విభాగం మద్యం

మిగతా 2లో

## చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి

**- రాష్ట్రం విడిపోవడానికి కిరణ్ కుమార్ రెడ్డి,చంద్రబాబు నాయుడు కారకులు**
**నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి**
**8వ డివిజన్లో పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ తో కలిసి ఎన్నికల ప్రచారం**
**నిర్వహించిన విజయసాయిరెడ్డి**



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**చంద్రబాబు నాయుడు అవకాశవాద రాజకీయాలు చేసి.. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం విడిపోవడానికి చంద్రబాబు నాయుడు,కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ

మిగతా 2లో

## యువత భవిష్యత్తే...రాష్ట్ర భవిష్యత్
### - ఇదే చంద్రబాబునాయుడు ఆలోచన

**- పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ బాగా జరిగితే యువతకు ఉద్యోగాలు**
**- గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి, ఉద్యోగాలు నిల్**
**- మే 13న ప్రజలందరూ ఆలోచించి సైకిల్ గుర్తుపై ఓటేయండి**
**- నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించండి**
**- 44 డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అభ్యర్థన**
**- నారాయణకి ఘన స్వాగతం పలికిన ప్రజలు, తెలుగు తమ్ముళ్లు**
**- జై టీడీపీ...జై నారాయణ అంటూ హోరెత్తిన నినాదాలు**



# నెల్లూరు నియోజకవర్గం

## కోడ్ అమలును అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలి

డంప్ లు ఎక్కడున్నాయో గుర్తించి సీజ్ చేయాలన్నారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, ఎక్స్పెండిచర్ టీములు తనిఖీలు ముమ్మరం చేసి సీజర్ల మీద దృష్టి పెట్టాలన్నారు. చెక్ పోస్టుల దగ్గర ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ఆటోలు ,ద్విచక్ర వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నెల్లూరు జిల్లాలో విధులు కేటాయించబడిన వారు మే ఒకటో తేదీలోగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫామ్ 12 అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కోసం అనువైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందిన వారిని వినియోగించుకోవాలన్నారు.

ఈ సమావేశంలో ఎస్. లవన్న నోడల్ అధికారులు బాపురెడ్డి, వెంకట్రావు, పద్మావతి, అనిత రాణి, ఎస్ రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా కూటం దే ఢిల్లీ పీఠం-కొప్పుల రాజు



**నెల్లూరు పొలిటికల్ (మేజర్ న్యూస్ )**మే 13న జరగనున్న పార్లమెంటరీ,అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయినా బిజెపి కూటమిని గద్దెదించాలని నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థి కొప్పుల రాజు పేర్కొన్నారు .పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ వద్ద నుండి విక్కిరాల పేట రోడ్డు వరకు రోడ్ షో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయమునకు శంకుస్థాపన చేశారు. బహిరంగ సభలో మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు నుండి కాంగ్రెస్ పార్టీ కీ అద్భుతమైన ఆదరణ లభిస్తుందన్నారు.పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ శాయాశక్తుల కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీలు పదేళ్లలో వనరుల దోపిడీ చేశారు తప్పా , రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని ఆయన ఏద్దేవా చేశారు . విభజన హామీలు ప్రత్యేక హెూదా గురించి కల్లబొల్లి కబుర్లు చెప్పి బిజెపికి రెండు పార్టీలు తొత్తులుగా పనిచేసేయన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో రాగానే మొదటి సంతకం ప్రత్యేక హెూదా ఫైల్ పై జరుగుతుందని రాహుల్ గాంధీ తీర్మానం చేశారనితెలిపారు.దేశంలో మోదీ సంపదంత సంపన్నులకే దోచిపెడుతున్నా రన్నారు.మతవిద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప అభివృద్ధి లేదని అన్నారు. పదేళ్లలో దేశం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు.అందుకే బిజెపిని సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంచార్జ కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సంజయ్ కుమార్, సుధీర్ , బి. శోభన్ బాబు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతనబోయిన నరేష్ నెల్లూరు పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సిహెచ్ నరేష్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు పొట్లూరు రవి ఏలూరు నాగర్జున రవిచంద్ర రాజు శ్రీనివాస్ రాజు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీపతి ప్రకాశం సతీష్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విధ్వంసకర దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలి

నిర్వీర్యం చేశారని, రైతులను దోచుకున్నారని చంద్రబాబు విమర్శించారు. మ్యానిఫెస్టోను గురించి గొప్పలు చెప్పే జగన్ గత మ్యానిఫెస్టోలో 99.5శాతం అమలు అంటేన్నారని, నిజంగా అమలు చేశారా అని ఆయన అడగ్గానే లేదులేదు అంటూ జనాలు తీవ్రంగా స్పందించారు. ఈదపా మ్యానిఫెస్టోలో జగన్ చేతులెత్తేశారని, తూతూమంత్రపు మ్యానిఫెస్టో విడుదల చేశారని, అందులో రైతుల ఊసే లేదని ఆయన పేర్కొన్నారు. మాటతప్పిన, మడమతిప్పిన వ్యక్తి జగన్ అని, బాబాయిని గొడ్డలితో హత్యగావించి నారాసురరక్తచరిత్ర అంటూ తనపై నిందలు వేయబూనాడని, కోడ్డికత్తి, గులకరాయి డ్రామాలతో పబ్బం గడుపుకోవాలని ఆశపడుతున్నాడని, ఈ డ్రామాలు ప్రజలకు బాగా అర్థమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. 14కోట్ల అప్పులు చేసిన ముఖ్యమంత్రి ప్రజలకు 10రూపాయలు ఇచ్చి 100రూపాయలు వివిదరూపాలుగా గుంజుతున్నాడని, 1000 రూపాయలు తనజేబుకు పంపుతున్నాడని, ప్రజాస్వామ్య విరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా విధ్వంసకర పాలన సాగించే జగన్కు, ఆపార్టీ అభ్యర్థులకు ఓట్లేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని చంద్రబాబు పేర్కొంటూ ప్రజలారా అన్ని పరిస్థితులను బాగా ఆలోచించాలని, అర్థం చేసుకోవాలని, అందరి ప్రయోజనం, అన్ని ప్రాంతాల అభివృద్ధి చేయగల, సంపద సృష్టించగల, పరిశ్రమలు సాధించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించగల తెలుగుదేశంను గెలిపించాలని, ఆత్మకూరు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిలను గెలిపించాలని చంద్రబాబునాయుడు కోరుతూ వారి విజయానికి కృషిచేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డిలను ఆయన అభినందించారు. ఇసుకవేస్తే రాలనంతగా పాల్గొన్న అశేషజనవాహిని సభలో చంద్రబాబు అందరినీ స్పందింపజేసే విధంగా ప్రసంగించారు.ఆత్మకూరు నియోజకవర్గాన్ని వైసిపి ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యం చేసిందని, మన ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రిగా ప్రాధాన్యతనివ్వాలని చంద్రబాబునాయుడును మాజీ మంత్రి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి కోరారు. ఆనం సంజీవరెడ్డిసోమశిల హైలెవల్కెనాల్ను పట్టించుకోలేదని, సోమశిల ప్రాజెక్టు ఆఫ్రాన్ దెబ్బతిని రెండేళ్ళు దాటినా పట్టించుకోలేదని, ఈప్రాంత చిరకాలవాంఛగా ఉన్న నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గం తదితరాలను ఆనం వివరించారు. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రసంగిస్తూ వైసిపికి చెందిన మేకపాటి కుటుంబీకులకు పదేళ్ళు అవకాశం ప్రజలు ఇస్తే ఏంచేశారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి, బొల్లినేని కృష్ణయ్యనాయుడు, దేశంనేత తాళ్ళూరు గిరినాయుడు, రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి పుట్టం బ్రహ్మానందరెడ్డి, ఆనం రంగమయూర్రెడ్డి, ఆనం కైవల్యారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్చైర్మెన్ సర్దార్, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్, రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి,, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, చల్లా రవికుమార్రెడ్డి, కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, చంద్రా వెంకటసుబ్బానాయుడు, నియోజకవర్గంలోని అన్నిమండలాల టిడిపి,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

**బుచ్చిరెడ్డి పాలెం లో**
**యువతా..... మేలుకో......**

ఓ యువతా మేలుకోండి మీరు వేసే ఓటు మీ భవిష్యత్ ని మారుస్తుందని, మీ యొక్క నిరుద్యోగ సమస్య పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన నెల్లూరు జిల్లా లోని , బుచ్చిరెడ్డి పాలెం లో ప్రజా గళం సభ సభల్లో చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈప్రజా గళం కార్యక్రమానికి భారీగా జనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ యువత కు జాబ్ కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలన్నారు. అధికారం లోకి వచ్చిన వెంటనే తొలి సంతకం మెగా %ణుాజ% పైనే ఉంటుందన్నారు. యువత కు ఉద్యోగం వచ్చేవరకు నెలకు 3000రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రజలందరూ గట్టిగా ఈ ఎన్నికల్లో పనిచేసి పార్టీ ని గెలిపిస్తే మీకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి పోటీ గా %నూ%2 పోటీలో ఉన్నాడన్నారు.కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంట్తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు.గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా ఆడి జగన్ అధికారం లోకి వచ్చారని, ఈ ఎన్నికల్లో గులక రాయి డ్రామా ఆడి అధికారం లోకి రావడానికి పెద్ద డ్రామా ఆడుతున్నారని ఆయన ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## యువత భవిష్యత్తే...రాష్ట్ర భవిష్యత్
## - ఇదే చంద్రబాబునాయుడు ఆలోచన

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**యువత భవిష్యత్తే...రాష్ట్ర భవిష్యత్ అని...మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన అని...చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే యువత భవిష్యత్ కు గ్యారెంటీ అని... మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో... ఆయన నెల్లూరు సిటీ నియోజకవర్గం 44 డివిజన్ పోస్టాఫీసు సెంటర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి డివిజన్లోని ప్రజలు అడుగడుగునా హారతలు పట్టి... జై టీడీపీ జై నారాయణ అంటూ నినాదాలు హెూరెత్తించారు. ఈ సందర్భంగా నారాయణ ప్రచార రథంపై పర్యటిస్తూ... ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓట్లేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్కెళ్లినా ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని...అందుకు కారణంగా 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో నేను చేసిన అభివృద్ధేనన్నారు. 2019 నుంచి ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అంటే ఇచ్చామని...కానీ ఛాన్స్ ఇచ్చి ఎంతో నష్టపోయామని ప్రజలే చెబుతుండడం నిజంగా చాలా బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలతోపాటు వ్యాపారాస్తులు ఎంతో నష్టపోయారని...ఏ రోజు షాప్ పగులగొడుతారా...? ఏ రోజు షాప్ లైసెన్స్ రద్దు చేస్తారా... ఏ రోజు అరెస్ట్ చేస్తారా అని...బిక్కు బిక్కు మంటూ వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఎవరికి సెక్యూరిటీ లేదన్నారు. ప్రభుత్వం అంటే ప్రజల సెక్యూరిటీతోపాటు సంక్షేమం, వారి డెవలప్ మెంట్ చూడాలన్నారు. జగన్ ప్రభుత్వంలో యువత భవిష్యత్ ఏంటోనని వారికే అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా యువతకు ఉద్యోగాలు రాక నానా అవస్థలు పడుతున్నారన్నారు. వ్యాపారాలు బాగా జరిగి...పరిశ్రమలు వస్తే...ఆటోమెటిక్గా యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. కానీ మన రాష్ట్రంలో వ్యాపారస్తులు ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోలేరని...పరిశ్రమలు రావని...ఉన్నవే ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయన్నారు. మీ అందరి సహకారం తో... తెలుగుదేశం ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని...రాగానే చంద్రబాబునాయుడు ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి అనేక పరిశ్రమలను మన రాష్ట్రానికి తీసుకువస్తారన్నారు. నేను అధికారంలోకి రాగానే... నెల్లూరులో యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తానని...వారి ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి...నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి

భాగ్యస్వాములయ్యారని.. ఇటువంటి అవకాశవాద రాజకీయాలు చేసిన చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ తమ ఓటుతో బుద్ధి చెప్పాలని నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 8వ డివిజన్ ప్రాంతంలో నెల్లూరు నగర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తో కలిసి విజయ సాయి రెడ్డి గడపగడపకు వెళ్లి.. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి.. వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సహకరించిన ఏకైక వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని,ఒక దుష్ట శక్తిగా కిరణ్ కుమార్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఇదే అభిప్రాయం అప్పటి అడ్వకేట్ జనరల్ అభిప్రాయం వ్యక్తం చేసినా కూడా సోనియా గాంధీతో కుమ్మక్కై కిరణ్ కుమార్ రెడ్డి పదవిని విభజన సమయంలో మరో ఆరు నెలలు నిలబట్టుకోవడానికి అడ్డుకొనే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని పడిపోకుండా ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు కాపాడడం జరిగిందన్నారు.చంద్రబాబు బిజెపితో కలవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.ఆ పార్టీలకు ఒక సిద్ధాంతం లేదని, విధి విధానాలు లేకుండా, రాజకీయ అధికారమే పరమావధిగా రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటుతో చంద్రబాబు నాయుడు శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొనే విధంగా గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ మొగపల్లి కామాక్షి దేవి,నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిన్నెర ప్రసాద్,కిన్నెర ప్రేం,దోంతల రాఘు,ఎం శ్రీధర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా డ్రైను కాలువల పూడికతీత

### - ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ

**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)**నగర పాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో భాగంగా అన్ని డివిజన్లలో డ్రైను కాలువల పూడికతీతకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పనులను పర్యవేక్షిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలియజేసారు. స్పెషల్ డ్రైవ్ జరుగుతున్న 4వ డివిజన్ శ్రీరామ నగర్ కాలనీ ప్రాంతంలో పూడికతీత పనులను డాక్టర్ శనివారం పర్యవేక్షించారు. మురుగు కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు వేయడం వల్ల పారుదలకు అంతరాయం కలిగి దుర్వాసన వ్యాపిస్తుందని తెలిపారు.



అపరిశుభ్ర వాతావరణం దోమల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుందని, వివిధ అంటు రోగాలకు కారణమవుతుందని డాక్టర్ వివరించారు. పూడికతీత పూర్తయిన వెంటనే సిల్ట్ మురుగు మొత్తాన్ని వాహనాల ద్వారా తరలించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పూడికతీత పనులను అన్ని డివిజనుల్లో నిరంతరం పర్యవేక్షించేలా సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసామని డాక్టర్ తెలియజేసారు.

# మరింత సంక్షేమాన్ని అందించే జగనన్న మెనిఫెస్టో : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**సంగం మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెయ్యగలిగిందే చెబుతారని, చెప్పించే చేస్తారని, అందుకు అనుగుణంగా మరింత సంక్షేమాన్ని అందచనేలా మెనిఫెస్టోను ప్రజల కోసం విడుదల చేశారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సంగం మండలం వెంగారెడ్డిపాళెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నూతన మెనిఫెస్టోను విడుదల చేసిన నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన తీసుకొచ్చిన సంస్కరణలే సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం పేదరికాన్ని తగ్గుముఖం పట్టించేందుకు ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. ఐదు సంవత్సర కాలంలో జీడీపీలో రాష్ట్రం 14వ స్థానం నుంచి 4కు వచ్చిందని, పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధిలో 2వ స్థానంలో, ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి స్థానంలో, డ్రాప్ అవుట్స్ నివారణతో కేరళతో సమానంగా ఉన్నామని అన్నారు. ఇంకా సంక్షేమాన్ని అధికంగా కొనసాగించేందుకు అమ్మఒడి పథకాన్ని రూ.15వేల నుంచి రూ.17 వేలు చేశారని, ద్వారా మహిళలకు రూ. లక్షల వరకు రుణాలు, పించను రెండు విడతల్లో రూ. 3300 వరకు పెంపు. నేతన్న నేస్తం రూ.1.20 లక్షల నుండి రూ.2.40 లక్షల వకరు పెంపు, కావు నేస్తం, వైఎస్సార్ చేయూత, ఈలీన నేస్తం, వాహన మిత్ర లాంటి పథకాలన్నింటిని ప్రస్తుతం అందచేస్తున్న సంక్షేమం రెండింతలు చేశారన్నారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్ మెంట్ కింద ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నియోజకవర్గంలో ఒక హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తి, వారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు, బద్వేల్-కృష్ణపట్నం పోర్టు రోడ్డు నిర్మాణం ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసే విధంగా మాకు హామీ ఇచ్యారని, తప్పకుండా వచ్చే ఐదేళ్లలో పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. సంక్షేమం మరింతగా పెంచి అందించినే ఈ మెనిఫెస్టో ప్రజలందరి ఆకాంక్షలను పూర్తి చేసే విధంగా ఉంటుందని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

# టిడిపిలోకి చేరిన మెట్టుకూరు ..ఆహ్వానం పలికిన చంద్రబాబు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం లింగం గుంట గ్రామానికి చెందిన నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆనం ఆధ్వర్యంలో టిడిపి లోకి చేరారు. ఆత్మకూరులో ఎన్నికల ప్రచారానికి ఆనం పిలుపుతో వెళ్లిన మెట్టుకూరు కు చంద్రబాబు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. వైసిపి పార్టీలో ఉంటూ క్రియాశీలకంగా వ్యవహరించిన మెట్టుకూరు ఎమ్మెల్యే సీటు కోసం విశ్వ ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. వెంకటగిరి, ఉదయగిరి నియోజకవర్గానికి వైసిపి పార్టీ తరఫున ఎమ్మెల్యే సీటును ఆశించి భంగపడిన మెట్టుకూరు గత కొన్ని రోజులుగా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఈ నేపథ్యంలో టిడిపిలోకి చేరాలని నిశ్చయించుకున్నారు.ఆత్మకూరు చంద్రబాబు ఎన్నికల ప్రచారాన్ని వేదికగా



చేసుకొని తన అనుచర గణంతో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరికతో మండలంలో వైసీపీకి కొంత నష్టం కలిగినట్లు అయింది.

# బిసిలకు వైసిపిలోనే పెద్దపీట

**-బిసిల పక్షపాతి జగనన్న**

**-అఖిలభారతబిసిసంఘ అధ్యక్షుడు కృష్ణయ్య**

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** వైసిపిలోనే బిసిలకు పెద్దపీట వేశారని, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి బిసిల పక్షపాతి అని రాజ్యసభసభ్యులు, అఖిలభారత బిసిసంఘ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులోని శ్రీధర్గార్డెన్స్ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి బిసిల ఆత్మీయసదస్సుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ జిల్లాలో మేకపాటి కుటుంబీకులు బిసి,ఎస్సి,ఎస్టీ,మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారని, వారిని అన్నివిదాలా ఆదుకుంటుంటారని కృష్ణయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి తనను గుర్తించి ఎంపి పదవి ఇచ్చారని, అనేకమంది బిసిలకు రాస్యసభపదవులు, ఎమ్మెల్సీ పదవులు, కార్పోరేషన్ పదవులు ఇచ్చారని, డిప్యుటిముఖ్యమంత్రి పదవులిచ్చి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఎస్సి,ఎస్టీ, బిసి, మైనారిటీలు అన్నిరంగాల్లో వృద్ధి చెందాలన్న లక్ష్యంగా అనేక పథకాలు అమలుచేశారని, విద్య,వైద్య,ఉపాధి,స్థానికపాలనలో అత్యధికంగా కార్యక్రమాలు అమలుచేశారని కృష్ణయ్య పేర్కొన్నారు. అత్యంత సమర్ధనేత విజయసాయిరెడ్డి వైసిపి ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్నరని, విద్యాధికుడు, దూరదృష్టిగల యువనాయకుడు విక్రమ్రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నారని, బిసిలంతా వారిని ఆశీర్వదించి ఓట్లేసి గెలిపిస్తే ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.రాజ్యసభసభ్యులు బీద మస్తాన్రావు మాట్లాడుతూ బిసిలకు జగన్మోహన్రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, బిసిల అభివృద్ధిని ఆకాంక్షించారని, బిసిల బిడ్డల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అనేక పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారని ఆయన పేర్కొన్నారు. అన్నింటా 50శాతం బడుగు,బలహీనవర్గాలుండాలన్న తపనతో అవకాశాలు కల్పించారని, బిసిమంత్రిత్వశాఖకోసం కూడా యత్నించారని, బిసి కులగణనకు శ్రీకారం చుట్టారని మస్తాన్రావు పేర్కొన్నారు. వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక



విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూరిస్తే జగన్మోహన్రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుంటే మరింతగా ప్రయోజనం చేకూరుస్తారని బీద పేర్కొన్నారు. మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఊరికి, ప్రతి వ్యక్తికి ప్రయోజనం కల్గించిన నేత జగన్మోహన్రెడ్డిఅని, బిసి,ఎస్సి,ఎస్టీ,మైనారిటీలకు అత్యంత ప్రాధానత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డిదేనని పేర్కొన్నారు. ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులు విజయసాయిరెడ్డి, విక్రమ్రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి మాట్లాడుతూ తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని, ప్రభుత్వం నుండి నిధులు సాధించడంతోపాటు ఏడిఎఫ్ సంస్థ ఏర్పాటుచేసి తద్వారా కూడా ప్రవేటుగా నిధులు సాధిస్తున్నానని విక్రమ్రెడ్డి పేర్కొన్నారు. అందరూ ఆశీర్వదించి విజయం చేకూరిస్తే తాను రూపొందించిన గ్రామస్థాయి మ్యానిఫెస్టో అమలుచేసి ఈనియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్1గా నిలుపుతానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి బిసిలకు అన్నివిదాలా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ జెడ్పిటిసి మెంబర్, బిసినాయకుడు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఈసదస్సులు అనంతసాగరం మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణమ్మ, చేజర్ల జెడ్పిటిసి మెంబర్ పీర్లపార్థసారధిలు ప్రసంగించగా పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని బిసిసంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రాపూరు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం గౌరవరం గ్రామానికి చెందిన కాలువ రాంబాబు కుటుంబాన్ని జడ్పిటిసి సభ్యులు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి శనివారం పరామర్శించారు. శుక్రవారం గుండెపోటుతో రాంబాబు ఆకస్మిక మృతి చెందారు. మృతుడు రాష్ట్ర క్రీడా సంఘం డైరెక్టర్ కాలువ నర్సింలు



సమీప బంధువు. గ్రామానికి వెళ్లిన రాపూరు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## పీకే పాడులో సునీత ఎన్నికల ప్రచారం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం పడమటి కమ్మంపాడు పంచాయతీలో శనివారం టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.కమ్మంపాడు కమ్మవారిపల్లి గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు అందించారు. పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ సీనియర్ నాయకుడు వద్దిపోయిన లక్ష్మీ రెడ్డి, వల్లూరు శ్రీనివాసుల నాయుడు, కత్తి పెంచలయ్య ఆధ్వర్యంలో సునీత కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, దియ్యాల ప్రసాద్ నాయుడు, పత్తిపాటి సాంబయ్య నాయుడు,మేకా వెంకటేశ్వర్లు నాయుడు, పోతినేని ప్రసాద్ నాయుడు, జనసేన మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి, కత్తి సురేష్, దాసరి విజయ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రోడ్ షోకు భారీగా

## తరలి వెళ్లిన టిడిపి బిజెపి నేతలు

**సంగం మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరు పాలెం కూడలిలో జరిగే రోడ్ షో కు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శనివారం సాయంత్రం ఇచ్చేశారు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి,టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయం కోసం జరిగే ఈ రోడ్ షోకు సంగం మండలంలోని అనేక గ్రామాల నుంచి భారీ సంఖ్యలో టిడిపి,బిజెపి శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆత్మకూరు తరలి వెళ్లారు. టిడిపి మండల నేత గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్,బాణా శ్రీనివాస్ రెడ్డి,కాకు వెంకటేశ్వర్లు యాదవ్, కోటు కరుణాకర్ రెడ్డి, కేవీ శేషయ్య, జి సత్యనారాయణ, కె ఎస్ చౌదరి లు భారీగా వాహనాల్లో సభకు తరలి వెళ్లారు.

## చంద్రబాబు సభకు తరలిన ఏఎస్పేట టిడిపి నేతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరు పాలెం లో జరిగిన టిడిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ప్రజాగళం సభకు ఏఎస్ పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల పిలుపుమేరకు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ మేరకు ఏఎస్పేట మండలంలోని అన్ని గ్రామాల నుండి వాహనాలు ఆటోలలో స్కూటర్లలో సభకు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు అబ్బూరి రమేష్ నాయుడు ఏలూరు మాల్యాద్రి నాయుడు నంది వివేకానంద రెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి కాటంరెడ్డి నరసింహారెడ్డి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గం

## వింజమూరు మండలం ఊటుకూరు సమీపంలో లారీ దగ్ధం.



.**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం ఊటుకూరు సమీపంలో జామాయిల్ లోడు తో లారీ దగ్ధమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే
కావలి నుండి కర్ణాటక కు బయలుదేరిన జామయిల్ లోడ్ లారీ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది వెంటనేడ్రైవర్ అప్రమత్తం అయ్యి, ఫైర్ ఇంజిన్ కి ఫోన్ చేయడం వలన పెనుప్రమాదం.తప్పిపోయిందిక్యాబిన్ పూర్తిగా దగ్ధం, ఫైర్ సిబ్బంది. హుటాహుటిలో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు

## టిడిపి గెలుపు లక్ష్యంగా పనిచేయాలి ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలోని చాకలకొండ పంచాయతీలో ఉన్న ఎస్సీ కాలనీలో వింజమూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగ పట్ల వెంగయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి అభివృద్ధి కాకర్ల సురేష్ అలాగే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రతి ఎస్సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరికొండ శ్రీనివాసులు, గంగపట్ల హజరత్, అంకి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో చోరీ..



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..** పట్టణంలోని మారుతినగర్ లో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని మారుతినగర్ లో నివాసం ఉంటున్న తోకల సురేష్ అనే వ్యక్తి ఇంటికి తాళం వేసి కుటుంబీకులతో కలసి ఈ నెల 25న మనుబోలు మండలం వడ్లపూడి గ్రామంలో జరిగే ఓ వివాహానికి వెళ్ళారు.శనివారం ఉదయం వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి తలుపులు తీసి ఉన్నాయి.ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. దీంతో బీరువాలో పెట్టిన 18 సవర్ల బంగారు నగలు, రూ.లక్ష నగదు కనిపించలేదు.చోరీ జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో రంగంలోకి దిగిన పోలీసులు చోరి జరిగిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించగా ఇంటి వరండాలో గడపార పడి ఉంది.గడ్డపార సహాయంతో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టినట్లు గ్రహించి క్లూస్ టీమ్ కు సమాచారం అందించారు. దీంతో క్లూస్ టీమ్ వేలిముద్రలు సేకరించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



**వరికుంటపాడు మేజర్ న్యూస్** వింజమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం వరికుంటపాడు పంచాయతీ పరిధిలోని కడియం పాడు గ్రామం నుండి వైసీపీ కార్యకర్తలు బిజ్జం కృష్ణారెడ్డి బిజ్జం సుబ్బారెడ్డి బెజ్జం సంజీవరెడ్డి బత్తుల సతీష్ కొండే పోగు వెంగయ్య కొండే పోగు జయరాం కొండే పోగు వెంకట రాములు కొండపోగు చిరంజీవి కొండే పోగు హనుమంతరావు కొండే పోగు రమేష్ కొండే పోగు వేలాస కోమరి యోబు శేషం రమేష్ శేషం వెంకయ్య కొండిపోగు అభిషేకం కాశిం వెంకటేశు కొండే పోగు ప్రసాదు సంకె వెంకయ్య గట్టు నారాయణ దమ్ము బాల వెంగయ్య దర్శి నాగేశ్వరరావు ఎం వెంకటేశ్వర్లు లు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోల్పోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పార్టీ కండవు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ఆకర్షితులై వైసిపి పార్టీ నుండి టిడిపిలోనికి రావటం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు మే 13న జరుగుతున్న ఎన్నికలలో నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనను అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వర్లు పోలుబోయిన బ్రహ్మేశ్వర రావు సందే పవన్ కుమార్ గుండ్లపల్లి విజయ కుమార్ తదితరులు ఉన్నారు

# పేదలు అభివృద్ధి చెందాలంటే జగన్ కే ఓటు వేయాలి మేకపాటి



**ఉదయగిరి మేజర్ న్యూస్.** పేదలు బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని అయ్యవారి పల్లి, దేకూరి పల్లి ,బండకింద పల్లి శకునాలపల్లి పుల్లాయపల్లి సర్వరాబాదు గన్నేపల్లి పంచాయతీల్లో విజయ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామాలలో మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు మూలపల్లి గ్రామాల్లో అభివృద్ధి చెందాయి అంటే మేకపాటి కుటుంబంతోనే ఈ గ్రామాలు అభివృద్ధి చెందాయని మా ప్రాంతం కి మేలు చేసింది ఒక్క మీ మేకపాటి కుటుంబం ఎ ఓటు వేసి మిమ్మల్ని గెలిపిన్చుకోవడము ద్వారా మీ ఋణం తీర్చుకుంటాము మేకపాటి రాజగోపాల్ రెడ్డికి భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగుంటే ఓటు వేయమన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు గాంధీ జి కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిఎం జగనన్న తోనె సాధ్యం.సంక్షేమ పథకాలు ఇంటికి పంపి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మనల్ని కాపాడిన జగనన్న ఋణం తీర్చుకునే అందుకు మే 13 న జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అను నాకు, ఎంపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గానపెంట ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులుసొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి సర్పంచులు లకు రవణమ్మ గుండు బోయిన వెంకటరమణ కల్లూరి కృష్ణారెడ్డి కల్లూరు వెంకటేశ్వర రెడ్డి మూలే హక్కుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీల ద్రోహి చంద్రబాబు. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య




**ఉదయగిరి మేజర్ న్యూస్.** బీసీల ద్రోహి చంద్రబాబు అని భారతీయ బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు శనివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ లని బ్యాక్ వర్డ్ క్లాస్ లని ఎన్నికలప్పుడు వాడుకుని ఎన్నికల అనంతరం కూరలో కరివేపాకుతో సమానం గా చూడటం చంద్రబాబు నైజం అన్నారు.బీసీ లు అంటే బ్యాక్ బోన్ క్లాస్ ల భావించి బీసీ వర్గాలని రాజకీయమ్ గా, ఆర్థికంగా వారి ఎదుగుదల కి తోడ్పాటు ని ఇచ్చి గౌరవించడం ఒక్క సిఎం జగనన్న తోనె సాధ్యం అన్నారు.దేశం అంతటా బీసీ లకి రాజకీయంగా, ఆర్థికంగా 50 శాతం ఇవ్వమని మేము అడుగుతుంటే.. ఏకంగా ఆంధ్ర లో పదవులలో 65 శాతం పదవులకి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ లకి అందిస్తున్న ఏకైక సిఎం దేశం లో జగన్ ఒక్కడే. అన్నారుఉదాహరణ కి రాష్ట్రం లో 18 మంది రాజ్యసభ సభ్యులు ఉంటే 13 మంది బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీలకి ఇచ్చి గౌరవించిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు బీసీ లు ముఖ్యమంత్రి లు గా ఉన్న రాష్ట్రం లో కూడా బీసీ లకి న్యాయం జరగడం లేదు.. దేశం లో ఒక్క సిఎం జగనన్న ప్రభుత్వం లోనే అన్ని రంగాల్లో బీసీ లు కాలర్ ఎగురవేసి బ్రతుకుతున్నారు.
దళితుల లో ఎవరైనా పుట్టాలని కోరుకున్టారా, గొర్రెలు కాసుకునె వాడికి మంత్రి పదవా అన్టూ హేళన చేసిన దుర్మార్గుడు చంద్రబాబు. ఇదె జిల్లాలో బీద మస్తాన్ రావు ని అన్ని రంగాల్లో వాడుకుని చంద్రబాబు వదిలేస్తే సిఎం జగనన్న అదె బీద మస్తాన్ రావు కి రాజ్యసభ ఇచ్చి పార్లమెంట్ కి పంపి బీసీ లని గౌరవించిన ఘనత సిఎం జగనన్నది.అదేవిదంగా గొర్రెలు కాసుకునె వాడు అని చంద్ర బాబు ఎగతాళి చేసిన అనీల్ కుమార్ యాదవ్ ని మంత్రి వర్గం లో స్తానమ్ కల్పించి గౌరవం ఇచ్చింది మన జగనన్నె.చెప్పింది చేసే వాడు జగనన్న... ఇచ్చిన హామీ లు 99 శాతం పూర్తి చేసి మీ ఇంట్లో మంచి జరిగిఉంటేనే మరలా ఓటు వేసి గెలిపించండి అని అడిగే ధైర్యం ఉన్న సంక్షేమ సామ్రాట్ దేశం లోనే మన ముఖ్యమంత్రి జగనన్న ఒక్కడే.మేకపాటి కుటుంబం 40 సంవత్సరాలు గా ఉదయగిరి నియోజకవర్గం కి తమ కుటుంబ సేవలను అందిస్తు నియోజకవర్గం అభివృద్ధి కి పాటుపడ్డారు.. నేడు మేకపాటి కుటుంబం నుండి పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి సౌమ్యుడు, ఉదయగిరి నియోజకవర్గం ప్రజలకి మంచి చేయాలన్న తపనతో నిత్యం నియోజకవర్గం బాగుకొరకు పరితపిస్తూ ఉంటారు.. సిఎం జగనన్న కి మేకపాటి కుటుంబం అత్యంత సన్నిహితం ఉదయగిరి నియోజకవర్గం లో బీసీ, ఎస్సి, ఎస్టీ మైనారిటీ లు ఎమ్మెల్యే గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలిపించాలన్నారు రాజగోపాల్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తాడు.
ఎంపీ గా పోటీ చేసే విజయసాయి రెడ్డి అన్న అత్యంత బలవంతుడు. సిఎం జగనన్న కి ఆప్తుడు, కేంద్ర ప్రభుత్వం లో ప్రదాని, మంత్రులతో అత్యంత సన్నిహితులు గా ఉంటారు.నెల్లూరు ఎంపీ గా విజయసాయిరెడ్డి అన్న పోటి చేయడం నెల్లూరు జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టం. విజయసాయి రెడ్డి అన్న ని ఆదరించి గెలిపించండి.. అన్ని విధాలుగా ఉదయగిరి నియోజకవర్గం, నెల్లూరు జిల్లా ని అభివృద్ధి చేసుకుందాం.మే 13 న జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అన్నని, ఎంపీ గా పోటి చేస్తున్న విజయసాయి రెడ్డి అన్న ని బీసీ సోదరులు అందరు ఏకమై అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.లినేడు నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి లో ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారితో కలసి ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ప్రియతమ జాతీయ బీసీ నాయకులు రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్య
ఈ కార్యక్రమం లొ ఆయన వెంట బీసీ సెల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి రాష్ట్ర జనరల్ సెక్రటరీ బెజవాడ గణేష్ , మహిళా అధ్యక్షురాలు బీసీ సెల్ స్టేట్ మహిళా జనరల్ సెక్రటరీ వేముల బేబి రాని ,బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ జక్కా శ్రీనివాసులు, బీసీ సెల్ విద్యార్థి విభాగం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం, జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు బ్రహ్మేశ్వరం సర్పంచ్ మీసాల సుబ్బరాయుడు వింజమూరు మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య వేనేపల్లి నరసింహులు కన్వీనర్ గార్మెంట్ ఓబుల్ రెడ్డి స్థానిక బీసీ నేతలు పాల్గొన్నారు.

# దగదర్తి ఎన్నికల ప్రచారంలో మాలేపాటి బ్రదర్స్ తో కావ్య కృష్ణారెడ్డి.

### జగన్ కు ఓటేస్తే మళ్లీ విధ్వంసం.

### దగదర్తి లో మాలేపాటి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శాసనసభ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి



**దగదర్తి మేజర్ న్యూస్:–** భారీగా బాణాసంచా పేలుస్తూ.. మహిళలు హారతులు పడుతూ.. దిష్టితీస్తూ.. పూల వర్షం కురిపిస్తూ.. కావ్యను, మాలేపాటి బ్రదర్స్ ను ప్రజలు అఖండ స్వాగతం పలికారు. దగదర్తిలోని మిక్సడ్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, కొత్త హరినిజనవాడ, ఎస్టి కాలనీ, తూర్పు వీధి, మసీదు సెంటర్, అరుంధతివాడ, చెంతపు సెంటర్, మల్లామిట్ట, పాత హరిజనవాడల మీదుగా ఎన్నికల ప్రచారం హెూరెత్తింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంతో పోలిస్తే ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో పదిశాతంకూడా అభివృద్ధి జరగలేదని, రాష్ట్రంలో ఎక్కడ చూసినా పరిస్థితి ఇలాగే ఉందన్నారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి మాయమాటలు విని ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ విధ్వంసం తప్పదని పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 రూపాయలు, ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ ఏడాదికి 15 వేల రూపాయలు, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందన్నారు. అలాగే అవ్వ తాతల పింఛన్ 4 వేలు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంచి ఇస్తారని తెలియజేశారు. కేవలం సంక్షేమం మీదనే కాకుండా అభివృద్ధిపైనా చంద్రబాబు నాయుడు గారు దృష్టి పెట్టి ప్రజలకు సుపరిపాలన అందిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చదువుకున్న యువతకు మంచి ఉద్యోగాలు వస్తాయని, భవిష్యత్తు బాగుపడుతుందని చెప్పారు.

మే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి గారిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి అంటే ఒక నమ్మకం





### ప్రజలకు మేలు చేకూర్చే జగనన్న నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో

### ఇచ్చినమాటకు కట్టుబడి చెప్పాడంటే చేస్తాడంతే

### . వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల

### కోలాహలంగా మారిన కొమ్మరిపూడి, ములుముడి

**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్)**ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ఒక నమ్మకం అనే విధంగా మరోసారి నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ద్వారా మరోసారి నిరూపించారని నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన నెల్లూరు రూరల్ మండలంలోని కొమ్మరపూడి, ములుముడి గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమానికి స్వచ్ఛందంగా హాజరైన గ్రామస్తులు ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో ప్రజలకు అదనపు ప్రయోజనకరాన్ని చేకూర్చే విధంగా ఉందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం 3000 రూపాయలు ఇస్తున్న పింఛన్ ను రూ. 3500లకు పెంచడం జరిగిందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల చెప్పారు. చంద్రబాబు నాయుడు వలె సాధ్యముకాని హామీలు ఇచ్చి తీరా ప్రజలు ఎంతో ఆశతో అధికారం కట్టబెడితే అధికారంలో వచ్చిన మరుసటి రోజు నుంచి ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇవ్వలేదనిలి ఏవైతే ప్రజలకు మేలు చేస్తాయో... ఆ పథకాలన్నీ ఎంతవరకైతే మధ్యలో ఆగిపోకుండా ప్రజలకు మేలు చేకూరే విధంగా కొనసాగిస్తామో వాటిని మాత్రమే ప్రజలకు వాస్తవా రూపంలో ఎన్నికల ప్రచార మేనిఫెస్టోలో తెలియజేయడం జరిగిందని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కొనసాగేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగిస్తూ రానున్న ఐదు సంవత్సరాలలో మరింత అదనపు ప్రయోజనం చేకూరా విధంగా మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేయడం జరిగిందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. నెల్లూరు రూరల్ మండలంలోని కొమ్మరిపూడి, ములుముడి గ్రామాలు జాతర వాతావరణంలో కోలాహలంగా మారాయి. నెల్లూరు రూరల్ వైసీసీ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్ రెడ్డి ముందుగా శనివారం సాయంత్రం కొమ్మరిపూడి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి కొమ్మరపూడి, ములుముడి గ్రామాల వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. కొమ్మరపూడి, ములుముడి గ్రామంలోని ప్రతి వీధిలో ఓపెన్ టాప్ జీపుపై నుండి గ్రామస్తులకు రెండు చేతుల జోడించి నమస్కరిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డికి ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, కొమ్మరపుడి గ్రామ వైయస్ఆర్సీపీ నాయకులు నెట్టెం శ్రీధర్ నాయుడు, వల్లభనేని రమణమ్మ, కాకి మనోహర్, దొడ్ల మస్తానయ్య, సీనయ్య, బండి శ్రీనివాసులు, బాలు పెంచలయ్య, షేక్ మస్తానయ్య, దండి మురళీ పుండా మస్తానయ్య, తాడిపర్తి గోపి, పాదర్తి పెంచలయ్య, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లంక రామశివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, బద్దేపూడి రవీంద్ర, ఉదయగిరి నరసింహులు గౌడ్, వేమిరెడ్డి అశోక్ రెడ్డి, వేమిరెడ్డి హరిశివారెడ్డి, వేమిరెడ్డి హరికృష్ణ రెడ్డి, షేక్ జిలాని, టి శ్రీనివాసులు, వేమిరెడ్డి ధీరజ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, పార్టీ నాయకులు బెల్లంకొండ వెంకయ్య, పల్లాల శ్రీనివాసులు, మాదా బాబు, మణి యాదవ్, కరీముల్లా, కొమ్మరపూడి, ములుముడి గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కావలి నియోజకవర్గం

### అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

### ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను తెలియ పరచవచ్చు.

### పరిశీలకుల నోడల్ అధికారి,జిల్లా పౌర సరఫరాల అధికారి డి.వి రమణ

నెల్లూరు,కలెక్టరేట్(మేజర్ న్యూస్ )2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించేందుకు, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాకు ఎన్నికల పరిశీలకులను కేంద్ర ఎన్నికల సంఘం నియమించిందని, వీరు ప్రజలకు, రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంటారని జిల్లా పరిశీలకుల నోడల్ అధికారి డి వి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం నెల్లూరు జిల్లాకు ఎక్సపెండించర్, జనరల్, పోలీస్ పరిశీలకుల ను పంపించినట్లు తెలిపారు.

అబ్జర్వర్ల వివరాలు

.........................

1). నితిన్ సింగ్ బదౌరియా, జనరల్ అబ్జర్వర్, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం. ఫోన్ నెంబర్ : 6281209403.

సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఏపీ టూరిజం (హరిత) హెూటల్, రూమ్ నెంబర్ 417, ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు.

2). రామ్ కుమార్ గౌతమ్, జనరల్ అబ్జర్వర్, కందుకూరు, కావలి, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం. ఫోన్ నెంబర్ : 9014504275.

సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఏపీ టూరిజం (హరిత) హెూటల్, రూమ్ నెంబర్ 311, ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు.

3). అశోక్ టి దూదే, పోలీసు అబ్జర్వర్, కందుకూరు, కావలి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం. ఫోన్ నెంబర్ : 7569618685సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : పోలీస్ కమ్యూనిటీ హాల్, పోలీస్ పరేడ్ గ్రౌండ్, నెల్లూరు, ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు. 4) . గోరసె ప్రసాద్ దత్తాత్రేయ, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం. ఫోన్ నెంబర్ : 8008292237.

సంప్రదించవలసిన ప్రదేశం, : ఏపీ టూరిజం (హరిత) హెూటల్, రూమ్ నెంబర్ 211. ఉదయం 10 నుండి 11 గంటల వరకు.

5). కంచన్ రామ్ మీనా, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు. ఫోన్ నెంబర్ : 8247832811

సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఏపీ టూరిజం (హరిత) హెూటల్, రూమ్ నెంబర్ 408, ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు.

6). జ్యోతిమోయ్ బైలుంగ్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, కందుకూరు, కావలి, ఆత్మకూరు, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాలు. ఫోన్ నెంబర్ : 8639687940సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఏపీ టూరిజం (హరిత) హెూటల్, రూమ్ నెంబర్ 410, ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు. 7). కె.జ్యోతి, సాధారణ పరిశీలకులు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం. ఫోన్ : 9912340472సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఎ-5 హెూటల్ , తిరుమల డెయిరీ వద్ద, బూదనం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా. ఉదయం 10 నుండి 11 గంటల వరకు. 8). అరవింద్ సాల్వే, పోలీసు పరిశీలకులు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం. ఫోన్ : 9154141876సంప్రదించవలసిన ప్రదేశం : పోలీస్ గెస్ట్ హౌస్, వెంకటేశ్వర యూనివర్సిటీ దగ్గర, తిరుపతి. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. 9). పరదీప్ కుమార్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం. ఫోన్ నెంబర్ : 9032666742.సంప్రదించవలసిన ప్రదేశం, సమయం : ఎన్ ఏ ఆర్ ఎల్ గెస్ట్ హౌస్, రూమ్ నెంబర్ 4, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఫ్లైఓవర్ వద్ద తిరుపతి. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు నేరుగా ఫిర్యాదులను తెలియజేయవచ్చు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## మత్స్య సహాయకులు వెంకటేశ్వర్లు కు డాక్టరేట్ ప్రధానం.



**ముత్తుకూరు ఏప్రిల్ 27( మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామ సచివాలయంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వి వెంకటేశ్వర్లకు డాక్టరేట్ లభించింది. శనివారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లి ఈ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. మెరైన్ బయాలజీ విభాగంలో ప్రొఫెసర్ సిహెచ్ వెంకట్రాయులు పర్యవేక్షణలో బయోఅక్యుములేషన్ అఫ్ టాక్సిక్ మెటల్స్ అండ్ మెటల్లోతయోనిన్స్ ఇన్ సెలెక్టెడ్ మెరైన్ ఫిషెస్ అఫ్ నెల్లూరు కోస్ట్ ఇన్ సౌత్ కోస్టల్ ఆంధ్రప్రదేశ్"లి అనే అంశంపై వి.వెంకటేశ్వర్లు సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆచార్య ఆర్.మధుమతి కంట్రోలర్ అఫ్ ఎక్జామినేషన్స్ తెలియజేశారు.రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి విజయానంద్ కుమార్ బాబు , ఇతర విభాగాల అధ్యాపకులు అభినందించారు.

## వచ్చేది వైకాపా ప్రభుత్వమే.... ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి.

## నిర్వాసిత కాలనీలో వైకాపా ప్రచారం.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 27( మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని మండల ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. శనివారం సాయంత్రం నిర్వాసన కాలనీ శంభునితోపు గ్రామంలో పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. పార్టీ కార్యకర్తలుతో కలిసి ఎంపీపీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల మేనిఫెస్టో వెల్లడించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నందమూరి బాలకృష్ణతో వి.పి.ఆర్ భేటీ



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ తో నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర భేటీ అయ్యారు. శుక్రవారం స్వర్ణాంధ్ర సాధికార యాత్ర అనంతరం బాలకృష్ణ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇంట్లో బస చేశారు.ఈ సందర్భంగా శనివారం నెల్లూరు నగరంలోని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఇంటికి చేరుకున్న వి.పి.ఆర్.. బాలకృష్ణతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై చర్చించారు.

# ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణమే సమస్య పరిష్కరించాం..

## పొదలకూరుపట్టణ వైసీపీ నాయకులు

**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల ఒకసారి ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చి వాళ్ల మామని గెలిపించడం కోసం అభివృద్ధి జరగలేదని చెప్పడం ఆమెకు తగదని హితవు పలికారు. కరోనా లాంటి ప్రాణాంతకమైన జబ్బు ప్రపంచాన్ని అతలాకులం చేస్తుంటే ఆమె గాని వాళ్ళ మామ గాని పొదలకూరు మండలం వైపు కన్నెత్తి కూడా చూడలేదని, ఈరోజు ఎలక్షన్ వచ్చేసరికి తన మామని గెలిపించమని ప్రజల మధ్యకు రావడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. అసలుప్రజలతో సంబంధాలు లేని మీకు ఓట్లు ఎలా పడతాయి అని అనుకుంటున్నారు. పొదలకూరులో అభివృద్ధి ఏ కాలనీకి వెళ్లినా ప్రజలే చెబుతారు. కాలికి మట్టి అంటకుండా సిమెంట్ రోడ్లు, మురుగునీరు కాలువలు, వీధిలైట్లు, కరెంటు సమస్యలు, మంచినీటి అవసరాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలానే ఉన్నాయి. ఏ సమస్య అయినా పరిష్కరించిన నాయకుడు ఎవరు అంటే కాకాని గోవర్ధన్ రెడ్డి అనే చెబుతారు. మీరు అభివృద్ధి చేయరు. ప్రజా సమస్యల పట్టించుకోరు. తీరా ఎన్నికలు వచ్చేసరికి తగుదనమ్మ అని ముందుకు రావడం ఓటర్లను ప్రోలాభ పెట్టడం చేయడం తప్ప మీకు చేతనేంది ఇంకేమీ లేదు. మా



నాయకుడు ప్రజల అవసరాలు ఎప్పటికప్పుడు గుర్తిస్తూ తక్షణమే సమస్యను పరిష్కరించి వాళ్లకి తలలో నాలికలాగా ఉన్న వ్యక్తి మా కాకాని గోవర్ధన్ రెడ్డి అని అన్నారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో సర్వేపల్లి అభ్యర్థి కాకాని గోవర్ధన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సోమ అరుణ, ఉప సర్పంచ్, వాకాటి శ్రీనివాసులురెడ్డి,ఎంపీటీసీ సభ్యురాలు గంగవరపు లక్ష్మీ కళ్యాణి, పట్టణ వైసీపీ నాయకులు కోనం బ్రహ్మయ్య, పెద్దమల్లు రమణారెడ్డి, మద్ది రెడ్డి రమణారెడ్డి, మోలబంటి శేఖర్ బాబు, సోమా భాస్కర్, గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆకులూరి హేమంత్, హరి తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ వీధిలో వైకాపా ఎన్నికల ప్రచారం.



## మేనిఫెస్టో వివరాలు వెల్లడించిన నాయకులు.

**ముత్తుకూరు ఏప్రిల్ 27( మేజర్ న్యూస్)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్తుకూరు మండల కేంద్రం నందు శనివారం సాయంత్రం ఆ పార్టీ నాయకత్వం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. బ్రాహ్మణ వీధిలో ప్రారంభమైన ఈ ఎన్నికల ప్రచారం దళిత వాడల్లో కొనసాగింది. ఆ పార్టీ సీనియర్ నాయకులు ఈదూరు శ్రీనివాసులు రెడ్డి , మురాల వెంకటేశ్వర్లు, దేవా రెడ్డి అశోక్ రెడ్డి, దళిత నాయకులు బైన చిన్న రామయ్య, ఎంపిటిసి సభ్యులు షేక్ నవీద్ భాషా, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ఇంటింటికి తెలియపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రసంగంతో కూడిన కరపత్రాలను పంచిపెట్టారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో వివరాలు కూడా ప్రజలకు తెలియపరిచారు. ప్రజా సంక్షేమం కోసం అన్ని ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ జగన్ మేనిఫెస్టో రావడం జరిగిందని ఈ విషయాన్ని ప్రజలు గమనించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే హోదాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి శాసనసభకు వెళ్తారని నాయకులు పేర్కొన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో హామీలు నెరవేర్చక పోగా ప్రజలను మోసం చేశారని ప్రజలకు వివరించారు. టిడిపికి ఓట్లు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందని ఇంటింటికి తెలియపరిచారు. ఫ్యాను గుర్తుకే మీ ఓట్లు అంటూ నాయకులు ప్రజలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం : సోమిరెడ్డి శృతిరెడ్డి.



**పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..**సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలుపుతోనే సర్వేపల్లి అభివృద్ధి సాధ్యమని సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి అన్నారు.పొదలకూరు పంచాయతీ పరిధిలోని లింగంపల్లి మారుతి నగర్ ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓటు వేయమని అభ్యర్థించారు.ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఓడిన గెలిచిన సోమిరెడ్డి జీవితం సర్వేపల్లికి అంకితమని అన్నారు.త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మామయ్య సోమిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సర్వేపల్లి ప్రజలకు సోమిరెడ్డి అండగా ఉన్నారని ఎన్నిసార్లు ఓడిన, గెలిచిన పనిచేశారని,అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈసారి ప్రజలు ఆ విషయం గుర్తించి ఓట్లు వేసి గెలిపిచాలని కోరారు.కాకాణి పుణ్యమా అని లింగంపల్లి గ్రామంలో 3 నెలల నుండి 150 ఎకరాల పొలాలు బీడుగా మిగిలాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు,పట్టణ బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు,బక్కయ్య నాయుడు,టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ, మైనారిటీ నాయకులు జమీర్ భాషా, ఖాదర్ భాషా నాయకులు బోగోలు భాస్కర్ రెడ్డి,దేగ యశ్వంత్ రెడ్డి విష్ణు. తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మేనిఫెస్టోకి విలువ లేదు : సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల పరిధిలోని చింతోపు, ముంగలదొరువు, సౌత్ ఆములూరు గ్రామాలలో సర్వేపల్లి టీడీపీ కూటమి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. వైసీపీ మేనిఫెస్టో కి విలువ లేదని గత ఎన్నికల సమయంలో అబద్ధపు హామీలిచ్చి గద్దెనెక్కిన జగన్ 45ఏళ్లకే పింఛన్ ఇస్తానన్నావు మద్యపాన నిషేధం అన్నావు ఏ ఒక్క హామీని నెరవేర్చావని ప్రజలను ఓట్లడుగుతున్నావు జగన్ అని విమర్శించారు.కోడి కత్తి కేసులో అమాయకుడిని జైల్లో పెట్టించావని %చీ×ూా% నిర్ధారించలేదా అని ఎద్దేవా చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి కి సొంత ఊరిలోనే ప్రజలు ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంట్లో 18 నుండి 45 సంవత్సరాలు మహిళలకు పెన్షన్, చదువుకొనే పిల్లలకు ఏడాదికి 15వేలు చొప్పున ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తామన్నారు. ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి



హామీలిచ్చారు.ఈ సారైనా నన్ను గెలిపించి సర్వేపల్లిలో తలెత్తుకునేలా చేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర, మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి,మాగుంట రమణారెడ్డి, మద్దిన గోపాల్ నాయుడు, కోటయ్య నాయుడు,పైనం కోటేశ్వరరావు, లాలా చంద్రశేఖర్, దేవరాల ప్రవీణ్, మొగిలిగుంట పోతన కుమార్, ఇరగరాజు సుబ్బారావు, ఇరగరాజు రవీంద్ర, పిట్ట గణేష్, గుడ్లూరు శ్రీధర్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి





**- రాష్ట్రం విడిపోవడానికి కిరణ్ కుమార్ రెడ్డి,చంద్రబాబు నాయుడు కారకులు**

**నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి**

**8వ డివిజన్లో పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ తో కలిసి**

**ఎన్నికల ప్రచారం నిర్వహించిన విజయసాయిరెడ్డి**

**నెల్లూరు, (మేజర్ న్యూస్)**చంద్రబాబు నాయుడు అవకాశవాద రాజకీయాలు చేసి.. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం విడిపోవడానికి చంద్రబాబు నాయుడు,కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరూ భాగ్యస్వాములయ్యారని.. ఇటువంటి అవకాశవాద రాజకీయాలు చేసిన చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ తమ ఓటుతో బుద్ధి చెప్పాలని నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి కోరారు. నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 8వ డివిజన్ ప్రాంతంలో నెల్లూరు నగర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్ తో కలిసి విజయ సాయి రెడ్డి గడపగడపకు వెళ్లి.. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి.. వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సహకరించిన ఏకైక వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని,ఒక దుష్ట శక్తిగా కిరణ్ కుమార్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. రాష్ట్ర విభజనకు సోనియాగాంధీకి అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమర్ రెడ్డి సహకరించారని గుర్తు చేశారు.విభజన సమయంలో ఇది రాష్ట్ర-కేంద్ర సంబంధించిత అంశంగాసుప్రీంకోర్టు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఉంటే ప్రయోజనం ఉండేదన్నారు.ఇదే అభిప్రాయం అప్పటి అడ్వకేట్ జనరల్ అభిప్రాయం వ్యక్తం చేసినా కూడా సోనియా గాంధీతో కుమ్మక్కై కిరణ్ కుమార్ రెడ్డి పదవిని విభజన సమయంలో మరో ఆరు నెలలు నిలబట్టుకోవడానికి అడ్డుకొనే ప్రయత్నం కూడా చేయలేదన్నారు.కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని పడిపోకుండా ఆ రోజుల్లో చంద్రబాబు నాయుడు కాపాడడం జరిగిందన్నారు.చంద్రబాబు బిజెపితో కలవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.ఆ పార్టీలకు ఒక సిద్ధాంతం లేదని, విధి విధానాలు లేకుండా, రాజకీయ అధికారమే పరమావధిగా రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరును ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటుతో చంద్రబాబు నాయుడు శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొనే విధంగా గుణపాఠం చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ మొగపల్లి కామాక్షి దేవి,నుడా ఛైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిన్నెర ప్రసాద్,కిన్నెర ప్రేం,దోంతల రాఘు,ఎం శ్రీధర్ ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జనరంజికమైన వైసీపీ మేనిఫెస్టో

**- చేయగలిగేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతాడు**

**- జిల్లాలో లోప్రజాసేవ చేసే వారే వైఎస్ఆర్సీపీ అభ్యర్థులు..**

**- .. వైసిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ**

**పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు (మేజర్ న్యూస్)**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విలువలతో కూడిన జన రంజికమైన మేనిఫెస్టోను విడుదల చేశారని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం నెల్లూరు నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి జిల్లాలో ప్రజాసేవ చేసే వారిని అభ్యర్థులుగా నిలిపారన్నారు..

చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీలో డబ్బు సంచులి ఇచ్చిన వారికే సీట్లు ఇచ్చారన్నారు..నగరంలో పొంగూరు నారాయణ నాలుగున్నర సంవత్సరం అడ్రస్ లేదని ...తనకోసం కష్టపడ్డ వారికి నాలుగున్న రెళ్ళు గా కనపడలేదన్నారు.తెలుగుదేశం వారు కేవలం డబ్బుంటే చాలు ప్రజల నుండి గౌరవం వస్తుందని అహంకారంతో ఉన్నారన్నారు..జిల్లాలో పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయి రెడ్డికి నగరంలో ఖలీల్ అహ్మద్ కు విశేష ప్రజాదరణ లభిస్తోందన్నారు. పార్ట్ టైం నాయకుడైన పొంగూరు నారాయణకు నగర ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు..ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయగలిగేదే చెబుతాడని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రం మరో శ్రీలంక నైజీరియా అవుతుదన్నాడు. కానీ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి సుభిక్షంగా పాలన అందించి అన్ని సంక్షేమ పథకాలు పేదలకు అవినీతికి తావు లేకుండా అందించి ,ఉద్యోగ ఉపాధి కల్పించారు అన్నారు... కేవలం చంద్రబాబు తన పాలల్లో 34,000 ఉద్యోగాలు ఇస్తే తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 4,40,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనుడన్నారు..దేశంలో ఏ సీఎం చేయలేని విధంగా ఉద్యోగ కల్పన కల్పించాడన్నారు..ఉద్యోగాలు ఇవ్వలేదని కనీస జ్ఞానం కూడా లేకుండా మాట్లాడుతున్నారు..70 వేల కోట్లు సంక్షేమ కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖర్చు పెడుతుంటే 1,25,000 కోట్లు చంద్రబాబు నాయుడు ఖర్చు పెడతాం అంటున్నాడు.. కానీ ప్రజలు నమ్మే విధంగా లేరు అన్నారు. తమ నాయకుడు ఇచ్చిన హామీల లో స్పష్టత ఉంటుందని, చంద్రబాబు నాయుడు హామీల్లో ఉండదనీ ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు.చంద్రబాబు పిచ్చి మాటలు ప్రగల్బాలు ప్రజలు నమ్మేలా లేరన్నారు. పొంగూరు నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు అభివృద్ధి విషయం లో నిరూపిస్తే ఎమ్మెల్సీ రాజీనామా చేస్తానని గతంలో చెప్పానన్నారు...రాజకీయాల్లో పొంగూరు నారాయణ నీ నమ్మిన వారికి అండగా ఉంటానని చెప్పగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తే నారాయణ నెల్లూరుని అప్పులు పాలు చేశాడన్నారు..తాము పవిత్ర గ్రంథంగా భావిస్తామన్నారు..జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమన్నారు....

## ఎన్నికల ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయండి

**- ఆర్.ఓ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ దశల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించి విజయవంతంగా పూర్తి చేయాలని 117 - నెల్లూరు నగర నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., పేర్కొన్నారు.

నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు, హోమ్ వోటింగ్ బృందం, ఫెసిలిటేషన్ సెంటర్ టీమ్, పోస్టల్ వోటింగ్ టీమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ %డ% రిసీవింగ్ బృందాలకు ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ఆర్.ఓ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆర్.ఓ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేవరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వివిధ బృందాల నోడల్ అధికారులు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలుచేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండు విడతల ట్రైనింగ్ పూర్తయిందని, మూడో విడత శిక్షణ కూడా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. 85 శాతం పైగా పోలింగ్ జరిగే విధంగా ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. ఎపిక్ కార్డులు పూర్తి స్థాయిలో పంపిణీ జరగాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. మూడు అంతకన్నా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకే ప్రాంగణంలో ఉన్న ప్రాంతాల్లో సి.సి కెమెరాలు, పోలింగ్ కేంద్రం వివరాలు తెలిపే హెల్ప్ డెస్క్ లు, షామియనాలు, తాగునీటి ఏర్పాట్లను కల్పించాలని ఆదేశించారు.సమావేశంలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, పి.వి.సి, ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల మెటీరియల్ పంపిణీ, ఓటరు స్లిప్పుల పంపిణీ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో జిల్లా ట్రైనింగ్ అధికారి బాపిరెడ్డి, అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా, వివిధ విభాగాల ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి కలిసిన కలిగిరి మండల నాయకులు



**కలిగిరి (మేజర్ న్యూస్ )**పేదల జీవితాలను మార్చే పాలనకు మేం మద్దతుగా ఉంటాం. మళ్ళీ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సర్వశక్తులా కష్టపడతామని ఉదయగిరి నియోజకవర్గం కలిగిరి మండలానికి చెందిన 10మంది గ్రామ సర్పంచ్లు, 4 ఎంపిటిసిలు శనివారం నెల్లూరు రామమూర్తి నగర్లోని ఎంపి విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన్ని కలిసి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పార్టీ నుంచి ఎవరు బయటకు వెళ్ళినా ఏ విధమైన నష్టం లేదని ప్రజల మద్దతు వైస్సార్సీపీ కే ఉందని వారు ధీమా వ్యక్తం చేయడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఎంపీగా విజయ సాయి రెడ్డి ని , ఎమ్మెల్యేగా శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపించుకుంటామని వారు మాటిచ్చారని తెలిపారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి వారికి హామీ ఇచ్చారు.